epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 52 | బుధవారం | 12.06.2024



## వినూత్న రీతిలో..

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఓ హెచ్‌ఎం కొత్త దారిని ఎంచుకున్నాడు. ఆయన చేస్తున్న ప్రచారానికి అంతా ఆకర్షితులవుతున్నారు.. అదేంటో చూద్దాం పదండి.. హనుమకొండ నడికుడ మండలం చర్లపల్లిలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ వినూత్న రీతిలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాడు. తన మోటార్ సైకిల్‌కు మైక్‌ను పెట్టుకుని చర్లపల్లిలో వీధి, వీధి తిరుగుతూ.. ఇంటింటికి పోయి విద్యార్థులను నమోదు చేసుకుంటున్నాడు. ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకత, గొప్పతనాన్ని తెలియజేసే పాటలను తల్లిదండ్రులకు వినిపిస్తూ వారిని ఆకర్షించుకుంటున్నాడు.



# మోగనున్న బడి గంట..

నేటి నుంచి బడి గంట మోగనుంది. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు బుధవారం నుంచి పునఃప్రారంభమవుతున్నాయి. వేసవి సెలవులను సరదాగా గడిపిన విద్యార్థులు ఆటాపాటలకు గుడ్ బై చెప్పి బడిబాట పట్టనున్నారు. మూలకు పడేసిన పుస్తకాల బ్యాగులు, టిఫిన్ బాక్సులను దుమ్ముదులిపి సిద్ధం చేసుకుంటున్నారు. మరోవైపు విద్యాశాఖ కూడా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా బడులు తెరిచిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసింది.

- మన చౌరాస్తా, హనుమకొండ




నిబంధనల ప్రకారం

## బక్రీద్‌ను జరుపుకోవాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా

నిబంధనలకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు. పండుగ సందర్భంగా ఆయన ముస్లింలతో సమావేశం నిర్వహించారు.

2 లో




లింగ నిర్ధారణ చేస్తే

## కఠిన చర్యలు

- వరంగల్ కలెక్టర్ ప్రావిణ్య

స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ కలెక్టర్ ప్రావిణ్య హెచ్చరించారు. మంగళవారం వైద్య శాఖ అధికరులతో ఆమె సమీక్ష నిర్వహించారు.

2 లో

General News

# 20న జాతీయ నులి పురుగుల నిర్మూలన

- **పీహెచ్‌సీల్లో సేవలను పెంచాలి**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 20న మొదటి దశ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించనున్నట్టు జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం, తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరంలో ఆరు నెలలకోసారి రెండు సార్లు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ అల్బెండజోల్ మాత్ర నులి పురుగుల సంక్రమణను నియంత్రించడంలో సహాయపడుతుందని, జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 ఏళ్ల వయసు గల పిల్లలందరికీ ఉచితంగా ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యాసంస్థల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ కింద ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నులి పురుగుల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే సరిపడా ఔషధ గుళికలు అందుబాటులో ఉండేలా సరిచూసుకోవాలన్నారు. ప్రతి కేంద్రంలో పీహెచ్‌సీ డాక్టర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పరిశుభ్రమైన తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు పోస్టర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దీనిపై యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలన్నారు. అదే విధంగా జిల్లాలో మొత్తం 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, ఇందులో ఓపీ సేవలను మరింతగా పెంచాలని సూచించారు. అలాగే డాక్టర్లు, సిబ్బందికి తప్పనిసరిగా బయోమెట్రిక్ విధానంలో అటెండెన్స్ తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా రోస్టర్ ప్రకారంగా డాక్టర్లు, సిబ్బంది తమ విధులు నిర్వహించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు టీహబ్ నమోదును పూర్తిచేయాలన్నారు. సీహెచ్‌సీల్లో సిబ్బందికి సమావేశాలు ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయిలో పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలను సందర్శించి, పర్యవేక్షించాలని ప్రోగ్రామింగ్ అధికారులు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రులు, ల్యాబ్‌ల అక్రెడిటేషన్ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. వాటి నివేదికలను వెంటనే సమర్పించాలని తెలిపారు. అనంతరం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో హరీష్ రాజ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాము, డీఐఈఓ ఆంజనేయరాజు, డీడబ్ల్యూవో జయంతి, డీఐఓ డా.మహేందర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. సుధీర్, ప్రోగ్రాం అధికారులు, డీఈఎంఓ ప్రభాకర్, సీహెచ్‌ఓ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనలకు అనుగుణంగా
## బక్రీద్‌ను జరుపుకోవాలి

**జనగామ, మన చౌరాస్తా :** నిబంధనలకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా స్టేట్ ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్, సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాల్టీ టు అనిమల్స్ నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి జంతుబలులు జరగకుండా ఉండేందుకు డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ వెటర్నరీ డిపార్ట్మెంట్ అధికారులు, ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 ప్రకారం పశుజాతుల రక్షణ, వాటిని అభివృద్ధి చేయుట, జంతువుల వధించుట నిషేధమన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారంగా ఆవులు, దూడలు, పాలిచ్చే పశువులు, పనిచేసే పశువులను వధించడం నిషేధించబడిందని పేర్కొన్నారు. దీనిని అనుసరించి పండుగను జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో కన్వీనర్ డాక్టర్ ఎస్ఎల్ మనోహర్, డీవీహెచ్ఓ డాక్టర్ వై.నరసయ్య, జిల్లాలోని పశు వైద్యులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**జనగామ, మన చౌరాస్తా :**

జనగామ మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలపై ఏసీపీ అంకిత్ కుమార్‌తో కలిసి సంబంధిత ఇంజినీరింగ్, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులతో పలు సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోజురోజుకూ పెరిగిపోతున్న జనాభా కనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ప్రమాదాలను అరికట్టగలుగుతామని, సమయ పాలన సులువు అవుతుందన్నారు. అందుకు తగినట్లుగా ట్రాఫిక్ నిబంధనలను తెలిపే విధంగా రోడ్లు భవనాల శాఖ అధికారులు సూచికలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

- **వరంగల్ కలెక్టర్ ప్రావిణ్య**

**వరంగల్, మన చౌరాస్తా :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ కలెక్టర్ పి.ప్రావిణ్య హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోపియట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి.వి నిర్మలా గీతాంబతో కలసి పాల్గొన్న కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి స్కానింగ్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీ చేసి ఫోటోలు కూడా తీయాలని, సంబంధిత ఫారంలు తప్పనిసరిగా చెక్ చేయాలని, అనుమానం ఉన్న స్కానింగ్ సెంటర్లను గుర్తించి, వాటిపై రహస్య ఆపరేషన్లు నిర్వహించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువతకు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. భ్రూణ హత్యలను నివారించి, జిల్లాలో బాలికల నిష్పత్తి పెరిగేటట్లు చూడాలని కోరారు. సమావేశంలో డీసీపీ రవి, డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాష్, ప్రాజెక్ట్ అధికారి పద్మశ్రీ, మాస్ మీడియా అధికారి అనిల్, ఏసీపీ కిరణ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ బాబురావు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు పరుశురాం పాల్గొన్నారు.



# ఓరుగల్లుకు తమిళనాడు బృందం

- **శానిటేషన్ విధానంపై అధ్యయనం**
- **మేయర్, కమిషనర్‌తో భేటీ**

**వరంగల్, మన చౌరాస్తా:** వరంగల్ మహా నగరంలో అమలు చేస్తున్న శానిటేషన్ విధానాల అధ్యయనానికి తమిళనాడు రాష్ట్రానికి చెందిన మున్సిపల్ అధికారుల బృందం మంగళవారం నగరంలో పర్యటించింది. నగర సందర్శనలో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ అధికారులను కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మేయర్ వరంగల్‌లో అమలు చేస్తున్న అత్యాధునిక శానిటేషన్ పద్ధతులను వివరించారు. జీడబ్ల్యూఎంసీ అనుసరిస్తున్న విధానాలను క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసిన అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. నగరం ఒక లెర్నింగ్ ప్లాట్ ఫాం (నేర్చుకుని వేదిక)లా ఉందని కితాబిచ్చారు. అనంతరం తమిళనాడుకు చెందిన అధికారులను మేయర్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం తమిళనాడు బృందం జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినిను క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ కార్యక్రమం లో బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేశ్, అస్కి ప్రతినిధులు డా.రాజ్ మోహన్ రెడ్డి, ఓం ప్రకాష్, తమిళనాడు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

Local News

# పనుల్లో నాణ్యత పాటించాలి

■ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**జనగామ, మన చౌరాస్తా :** రహదారుల పనులు నాణ్యతతో చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, వైద్యంకు సంబంధించిన పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలన్నారు. సీడీఎఫ్, ఎస్డీఎఫ్, ఎంవోఎంబీ, ఈజీఎస్, ఎన్‌హెచ్‌ఎం నిధులను సకాలంలో వినియోగించి ప్రాధాన్యత పనులను తక్షణం పూర్తి చేయాలన్నారు. అవసరమైతే అదనంగా నిధుల కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన ప్రాధాన్యత గల రహదారులను మాత్రమే చేపట్టాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులు డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 89 పనులకు 29 మాత్రమే పెండింగ్ ఉన్నాయని మిగతా పనులు త్వరితగతిన చేపట్టి సత్వరమే పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో 33 పనులు ఉండగా 9 మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. 1995-96 సంవత్సర కాలంలో చేపట్టిన రహదారులు నేటికీ నాణ్యతతో ఉన్నాయని, 2000 సంవత్సరం తర్వాత చేపట్టిన రహదారి పనులలో నాణ్యత లేకపోవడం పర్యవేక్షణ లోపంగా ప్రస్ఫుటమవుతున్నదన్నారు. రహదారి నిర్మాణ పనులలో అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో బంజార భవన్ నిర్మాణాలకు నిధులు ఉన్నాయని, వెంటనే నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంగా ఉన్నందున డివిజన్ స్థాయిలో కార్యాలయాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ కె.రఘువీరారెడ్డి, ఐటీడీఏ ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ డి.వీరభద్రం, పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మన చౌరాస్తా :** రెండేళ్ల బీఈడీ (బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. నల్గొండలోని మహాత్మాగాంధీ వర్సిటీ ఆధ్వర్యంలో మే 23న జరిగిన టీజీ ఎడ్‌సెట్ 2024 పరీక్ష ప్రిలిమినరీ కీని ఇటీవల విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి విడుదల చేశారు. ఈ ఫలితాల్లో నాగర్‌కర్నూలుకు చెందిన నవీన్‌కు మొదటి ర్యాంకు, హైదరాబాద్‌కు చెందిన అషిత రెండు, మూడో ర్యాంకులో శ్రీతేజ నిలిచారు. ఎడ్‌సెట్‌కు 29,463మంది దరఖాస్తు చేసుకోగా.. 28,549మంది (96.90 శాతం) ఉత్తీర్ణులైనట్లు ప్రకటించారు.

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



# సాంబరాజు రవికి ఘన నివాళి


**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ మాజీ ప్రెసిడెంట్ సాంబరాజు రవి జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని చౌరాస్తాలో రవి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు ఏదునూరి నరేశ్ మాట్లాడుతూ రవి రజక జాతికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గోపి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిన్నలపురం జలేందర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏదునూరి వీరన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీకొండ రాజు, జిల్లా సీనియర్ నాయకులు ఉల్లెంగుల రాములు, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఉల్లెంగుల చంద్రశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నె ఉపేందర్, జిల్లా ముఖ్య సలహాదారు మెంతన కిష్టయ్య, దర్శనాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పదోన్నతులు, బదిలీలు పారదర్శకతతో జరిపించాలి

**హన్మకొండ, మన చౌరాస్తా :** పదోన్నతులు, బదిలీల ప్రక్రియలో భాగంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని పీటీఆర్ టీయూటీఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మందల తిరుపతి రెడ్డి, పలిత శ్రీహరి, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు రొండ్ల భాను ప్రసాద్ రెడ్డి, కాజీపేట మండల శాఖ అధ్యక్షులు దేవిరెడ్డి మాలకొండా రెడ్డి, అయినవోలు మండల శాఖ అధ్యక్షులు గుర్రం రాజు, మధుకర్ రెడ్డి, విజయ్ కుమార్ లు డీఈవోకు మంగళ వారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి, మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత జరుగుతున్న పదోన్నతులు, బదిలీలలో ఏ ఒక్క ఉపాధ్యాయుడు కూడా నష్టపోకుండా పూర్తి పారదర్శకతో నిర్వహించాలని కోరారు. డీ.ఎస్. ఈ. మార్గదర్శకాల ప్రకారం సీనియార్టీ జాబితాలో తప్పులు దొర్లకుండా ఒక్కటికి రెండుసార్లు పరిశీలించి పొరపాటు జరగకుండా రూపొందించాలన్నారు. అభ్యంతరాలు స్వీకరించి వాటిని పరిష్కరించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి వెబ్సైట్లో ఖాళీల వివరాలతో కూడినటువంటి జాబితాలను మండలాల వారీగా అందుబాటులో ఉంచాలని కోరారు. ఎన్ టైటిల్ మెంటు పాయింట్లలో తేడాలు ఉన్నట్లయితే వాటిని సవరించాలన్నారు. పదోన్నతులు, బదిలీలు సజావుగా సక్రమంగా జరగడానికి పిఆర్టీయూటీఎస్ హనుమకొండ జిల్లా శాఖ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# నీట్' పరీక్షను మళ్లీ నిర్వహించాలి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని, మళ్లీ ఎగ్జామ్ నిర్వహించాలని ఆర్టీఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14న రావాల్సిన నీట్ ఫలితాలను ఎన్నికల రిజల్ట్స్ రోజున హడావిడిగా విడుదల చేశారని ఆరోపించారు. నీట్‌లో ఆల్ ఇండియా స్థాయిలో 67 మంది ఫస్ట్ ర్యాంక్ సాధించారని, వారిలో మొత్తం 720 గాను 719, 718 మార్కులు సాధించారని, నీట్ చరిత్రలో ఇలాంటి ఫలితాలు ఎప్పుడు రాలేదన్నారు. అంతేగాకుండా ఒకే సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకులు సాధించారని, ఎగ్జామ్ నిర్వహణలో జరిగిన లోపాలకు ఇదే నిదర్శనమన్నారు. టెక్నికల్ సమస్యల వల్ల పరీక్షను లేట్‌గా నిర్వహించి, నిర్ణీత సమయంలోనే పరీక్ష ముగించారని, దీంతో సమయం కోల్పోయిన విద్యార్థులు కోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. హడావుడిగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బాధిత విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలుపుతామని ప్రకటించారని, దీని వలన మెరిట్ స్టూడెంట్స్ తీవ్రంగా నష్టపోయారన్నారు.




# గబ్బర్ సింగ్‌కు..
# హోం శాఖ..!

**మన చౌరాస్తా, సినిమా :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరనుంది. ఇక ఈక్రమంలోనే పవన్‌కు చంద్రబాబు ఏ పోర్ట్ ఫోలియో ఇస్తారో తెలుసుకోవాలనే ఆత్రం అందరిలో ఉంది. ఇక ఆ ఆత్రాన్నే పక్కకు పెడితే.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హోం మిస్టర్ అయితే చూడాలనే కోరిక ఈ ఫ్యాన్స్‌లో బలంగా ఉంది. గబ్బర్ సింగ్ లాంటి సినిమాల్లో ఖాకీ చొక్కాలో అందర్నీ ఉతికి ఆరేసిన పవన్.. ఆ పోలీస్ బాస్‌గా ఉంటే.. ఏపీ రాష్ట్రం నేరరహిత రాష్ట్రం అవుతుందనే కామెంట్ వారి నుంచి వస్తోంది. ఈ కామెంటే ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.